



HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 14-9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# శివన్నగూడెం ప్రాజెక్ట్ టిప్పర్‌ల

# ఓవర్ స్పీడ్...




- తృటిలో తప్పిన బస్సు ప్రమాదం
- పరిమితి మించి ఉరి మధ్యలో నుండి నడుపుతున్న టిప్పర్లు.
- డొక్కులైన రోడ్లు.. అతుకులు లేవు వాటిని సరిదిద్దే నాధుడు లేడు..
- ఇసుక, మట్టి లోడ్ లతో దుమ్ము లేపుతున్న అక్రమ రవాణా..!?
- మైనర్లు, మందుబాబుల చేతుల్లో ప్రజల జీవితాలు..!

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):-

మండలంలోని శివన్నగూడెం ప్రాజెక్ట్ లో నడిచే టిప్పర్ వాహనాలకు అడ్డుఅదుపు లేకుండా పోతుంది.. ఇసుక, మట్టి ఓవర్ లోడ్లతో, మితిమీరిన వేగంతో ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు.. రాత్రి పగలు అనే తేడా లేకుండా, ఊరి మధ్యలో నుండి 24 గంటలు అతివేగంతో నడుపుతూ, ప్రజలను యముడిలా పీడిస్తున్నారు. దుమ్ముదూళి, పెద్దపెద్ద హారన్ లతో, వెనుక వచ్చే వాహనాలకు కూడా దారి ఇవ్వకుండా నిర్లక్ష్యంగా బండ్లు నడుపుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

2లో

## పట్టుబడిన రేణు అగర్వాల్ హత్య కేసు నిందితులు

రాంచీలో అదుపులోకి తీసుకున్న పోలీసులు

రోల్డ్‌గోల్డ్‌ను చూసి.. బంగారు ఆభరణాలుగా భావించినట్లు విచారణలో నేరస్తుల వెల్లడి

2లో



## ఒక్క క్లిక్‌తో వస్తువుల గుర్తింపు

జీహెచ్ఎంసీ ఎస్సెట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఆవిష్కరణ


ట్రాకింగ్ సులభం.. వస్తువులు భద్రం

వస్తువుల సత్వర జారీకి అవకాశం అందుబాటులోకి కొత్త వ్యవస్థ

అధికారులు, ఉద్యోగులు హర్షం

# ఒక్క క్లిక్‌తో వస్తువుల గుర్తింపు

జీహెచ్ఎంసీలో ఇకనుంచి అధికారులు, ఉద్యోగులకు ఇచ్చే ఎలక్ట్రానిక్ వస్తువుల సమగ్ర జాబితాను డిజిటలైజ్ చేయనుంది. ఇందుకోసం టీజీ ఆన్‌లైన్ సహకారంతో ఎస్సెట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను కొత్తగా రూపకల్పన చేసి జీహెచ్ఎంసీ ఆవిష్కరించింది. ఈ విధానంలో వస్తువుల పర్యవేక్షణ, నిర్వహణ మెరుగుపడనుంది. జీహెచ్ఎంసీలో ప్రస్తుతం మాన్యువల్ వివరాలు నమోదు చేసి, కంప్యూటరీకరణ చేస్తుండగా ఇక నుంచి వస్తువులకు సంబంధించి ఇండెంట్ నుంచి ఆమోదం, జారీ వరకు అంతా వెబ్‌సైట్‌లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంది.దసాధారణంగా సంస్థలోని అన్ని సెక్షన్లకు అవసరాన్ని బట్టి కంప్యూటర్ ప్రాసెసింగ్ యూనిట్(సీపీయూ), మానిటర్, కేబుళ్లు, మౌ స్‌లు, ప్రింటర్లు, జిరాక్స్ యంత్రాలు వంటివి ఐటీ విభాగం సమకూరుస్తోంది. హోదాను బట్టి కొం దరు అధికారులకు ల్యాప్‌టాప్‌లు , మొబైల్ ఫోన్‌లు , ట్యాబ్‌లు ఇస్తారు. పలువురు అధికారులు, కొన్ని విభాగాలు ఆయా వస్తువులు తరచూ తీసుకుంటున్నట్టు గుర్తించారు. అంతకుముందు ఎప్పుడు వస్తువులు ఇచ్చామన్న వివరాలు ఇచ్చామన్న పూర్తిస్థాయి సమాచారం ఐటీ విభాగం వద్ద లేకపోవడం వల్లే కొంతమేర దుర్వినియోగం జరుగుతుందన్న అంచనాకు వచ్చారు. ఈ పద్ధతికి చెక్ పెట్టేలా డిజిటలైజేషన్ నిర్ణయం తీసుకున్నట్టు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. ఫలితంగా ఎస్సెట్ ( వస్తువుల) మేనేజ్‌మెంట్‌లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగనుంది. ఉద్యోగులకు కేటాయించిన వస్తువు ఎవరి వద్ద ఉందో సులభంగా ట్రాకింగ్ చేయవచ్చు. వస్తువుల బదిలీ, తిరిగి తీసుకోవడం సులభతరం కానుంది. అదే విధంగా ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ వస్తువుల సత్వర జారీకి వీలు




కలుగుతుంది. సాంకేతిక దన్నుగా తెచ్చిన ఈ కొత్త వ్యవస్థ పట్ల జీహెచ్ఎంసీ అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


**వస్తువుల సమాచారం చిటికెలో..**

మాన్యువల్ విధానంలో ఉద్యోగులకు ఇచ్చిన వస్తువుల వివరాలను తెలుసుకోవాలంటే అనేక రిజిస్టర్లను తిరిగేయాల్సి వచ్చేది. చాలా సమయం పట్టేది. ఏ వస్తువు ఎవరి దగ్గర ఉందో తెలుసుకోవడం కష్టంగా ఉండేది. ఈ విధానంలో వస్తువుల డిజిటలైజేషన్‌తో ఒక క్లిక్ దూరంలో సమాచారం లభిస్తుంది. ఏ విభాగం,అధికారి ఏ వస్తువు కోసం ప్రతిపాదన పెట్టారు..? ఎప్పుడు సరఫరా చేశాం..? తదితర వివరాలు ఇక నుంచి వెబ్‌సైట్‌లో నమోదు కానున్నాయి. ఫలాన వస్తువు కా వాలన్నా విజ్ఞప్తి నుంచి దానిని పరిశీలించి ఐటీ విభాగం అధికారులు ఆమోదం, సరఫరా వరకు అన్ని వివరాలు వెబ్‌సైట్‌లో ఉంటాయి. సంబంధిత విభాగం, అధికారులకు సరఫరా చేసే ముందు ప్రతి వస్తువుపై బార్ కోడ్ అంటిస్తారు. దానిని సానింగ్ చేస్తే వివరాలు వెబ్‌సైట్‌లో ఎంటర్ కానున్నాయి.

# శివన్నగూడెం ప్రాజెక్ట్ టిప్పర్ ల ఓవర్ స్పీడ్..





ప్రాజెక్ట్ టిప్పర్లు, భారీ వాహనాల వల్ల ఇప్పటికే దొక్కులైన శివన్నగూడెం రోడ్లకు, అతుకులు వేసే నాధుడు లేదని, ఎక్కడ చూసినా రోడ్లన్నీ గుంతలమయమైపోయాయని స్థానికులు వాపోతున్నారు. నిరంతరం గ్రామంలో తిరిగే ఈ వాహనాల వల్ల చిన్నారులు, వృద్ధులు రోడ్లపై తిరిగే పరిస్థితి కూడా కనపడటం లేదంటున్నారు. శివన్నగూడెం ప్రాజెక్ట్ లో మైనర్లు, మందుబాబులే వాహనాలు నడుపుతున్నారని అనేక ఆరోపణలు వినపడుతున్నాయి..!? పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం చర్లగూడెం చెరువులో ఇసుకను కూడా తీసుకోకుండా ప్రాజెక్ట్ సిబ్బంది ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని తెలుస్తుంది. అలాంటిది ప్రాజెక్ట్ నిర్మాణానికి ఇసుకను వాడుకోవడానికి అనుమతి ఎవరు ఇచ్చారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు..!? ఇదే ఇసుక లోడ్లు వేసుకొని, నాయకులు చెప్పిన దగ్గర డంప్ చేస్తున్నారని వినికిడి..!? ఇదే క్రమంలో శివన్నగూడెం యూనియన్ బ్యాంక్ మూలమలుపు దగ్గర, శనివారం ప్రమాదకర ఘటన చోటు చేసుకుంది. రిజర్వాయర్ కు చెందిన ఓ టిప్పర్, అధిక వేగంతో



చండూర్-మాల్ 0109 బస్సును ఢీ కొట్టింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఎవరికీ కూడా ఇబ్బంది జరగలేదు. ఎలాంటి గాయాలు తగలకుండా ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. గ్రామస్థులు ఈ ప్రమాదంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శివన్నగూడెం రిజర్వాయర్ లో పని చేసే, టిప్పర్ల అతివేగం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని, 24 గంటలు నడిచే ఈ వాహనాల వల్ల, ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరని వారు ప్రశ్నించారు. సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు. మైనర్లు, మందు బాబులు వాహనాలను నడపడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రాజెక్ట్ లో గడువు తీరిన వాహనాలు నడుస్తున్నాయని, చర్లగూడెం చెరువులో దొరికే ఇసుకను డంప్ చేసుకుంటూ, అక్రమంగా సంపాదిస్తున్నారని వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.. చర్లగూడెం చెరువులో అర్ధరాత్రుల్లు, అక్రమ ఇసుక రవాణాపై, బాలాజీ మితిమీరిన లెక్కలపై మరో క్రైమ్ మిర్రర్ కథనం ద్వారా మీ ముందుకు..

# పట్టుబడిన రేణు అగర్వాల్ హత్య కేసు నిందితులు

కూకట్‌పల్లి ఠాణా పరిధిలో జరిగిన రేణు అగర్వాల్ హత్య కేసులో ఎట్టకేలకు ముగ్గురు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 7 తులాల బంగారు ఆభరణాలు, 16 వాచ్‌లు, రోల్డ్‌గోల్డ్ ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో సీపీ మహంతి కేసు పూర్వాపరాలు వెల్లడించారు. రాంచీకి చెందిన రోషన్ కొంత కాలంగా కూకట్‌పల్లిలోని స్వాన్‌లేక్ అపార్ట్‌మెంట్ 14వ అంతస్తులో ఉన్న ఒక వ్యాపారి ఇంట్లో పనిచేస్తున్నాడు. చాలా కాలంగా నమ్మకంగా పనిచేస్తుండడంతో 13వ అంతస్తులో నివాసముండే స్టీల్ వ్యాపారి రాకేశ్‌కుమార్ భార్య రేణుక అగర్వాల్ తన ఇంట్లో పనిచేయడానికి ఓ వ్యక్తి కావాలని రోషన్‌ను కోరింది. దీంతో రోషన్ స్వరాష్ట్రానికి చెందిన తన స్నేహితుడు హర్షను రేణు అగర్వాల్ ఇంట్లో 10రోజుల కిందట పనికి కుదిర్చాడు. ఈ క్రమంలో రేణు అగర్వాల్ ఇంట్లో పెద్ద ఎత్తున బంగారు నగలు, డబ్బు, వాచీలు, ఇతర ఖరీదైన వస్తువులు ఉండడాన్ని హర్ష గమనించాడు. ప్రతి రోజూ రేణు భర్త, కుమారుడు వ్యాపార రీత్యా బయటకు వెళ్తుండటంతో ఇంట్లో యజమానురాలు ఒంటరిగానే ఉండడాన్ని గమనించారు. దీనిని అదునుగా చేసుకొని సులభంగా ఇంట్లో నుంచి ఆభరణాలను దొంగిలించవచ్చని భావించిన హర్ష..తన పథకాన్ని రోషన్‌కు వివరించాడు. దీనికి రోషన్ కూడా అంగీకరించడంతో ఈనెల 8న దొంగతనానికి స్కెచ్‌వేసి, 9న యజమానురాలి ఇంట్లో ఎలా దొంగతనం చేసి.. తప్పించుకోవాలో రెక్కీ నిర్వహించారు. పథకం ప్రకారం ఈనెల 10న రేణు అగర్వాల్ భర్త, కుమారుడు బయటకు వెళ్లినట్లు నిర్ధారించుకున్న రోషన్, హర్ష..యజమానురాలి ఇంట్లోకి చొరబడ్డారు. అడ్డు వచ్చిన రేణు అగర్వాల్‌ను కట్టేసి, ప్రెషర్ కుక్కర్‌తో తలపై బలంగా కొట్టి దారుణంగా హత్య చేశారు. అనంతరం బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు, నగదును దోచుకుని పరారయ్యారు. హత్యకు పాల్పడిన నిందితులు రైలు మార్గంలో తమ స్వరాష్ట్రానికి పారిపోవాలని పథకం పన్నారు. ఈ క్రమంలో హత్య చేసిన తరువాత సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకొని.. అక్కడి నుంచి జార?ండ్ వెళ్లేందుకు టికెట్‌లు సైతం కొనుగోలు చేశారు. కానీ అక్కడ పెద్ద ఎత్తున పోలీసులు కనిపించడంతో భయపడి హాఫీజ్‌పేటకు వెళ్లారు. అక్కడ క్యాబ్ బుక్ చేసుకొని రాత్రి ఒంటి గంటకు హాఫీజ్ పేట్ నుంచి క్యాబ్‌లో బయలుదేరి ఉదయం తొమ్మిది గంటలకు రాంచీ చేరుకున్నారు.



# సొంత ఖర్చులతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేదోళ్ళ విద్యకు పెద్ద పీట

- పలివేల పాఠశాలలో నూతన డెస్క్ బెంచీలు ఏర్పాటు
- కొత్త బెంచీలతో మురిసిపోతున్న విద్యార్థులు
- కోట్ల రూపాయలతో రెసిడెన్షియల్ స్కూల్ లో మౌలిక సదుపాయాలు
- ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు




**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** వెనకబడ్డ నియోజకవర్గం అభివృద్ధి చేయడానికి నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్వయంగా సమస్యలు తెలుసుకోవడానికి మార్నింగ్ వాక్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మార్నింగ్ వాక్ లో భాగంగా పలివేల పాఠశాలను సందర్శించారు.విద్యార్థులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా మీకు వెంటనే సమస్య పరిష్కరిస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు..విద్యార్థులకు ఇచ్చిన హామీ ప్రకారం తన సొంత ఖర్చులతో 7 లక్షల రూపాయల వ్యయంతో పలివేల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సరిపడా 110 బెంచీలను ప్రత్యేకంగా తయారు చేసి పాఠశాలకు ఇవ్వడం జరిగింది..కార్పొరేట్ కు దీటుగా ప్రతి తరగతి గదికి నాణ్యత గల డెస్క్ బెంచీలు అందజేశారు. విద్యార్థులు డెస్క్ బెంచీలు రావడంతో మురిసిపోతున్నారు.ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న ఎంఎల్ఏ కు గ్రామస్థులు ,విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 13(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రోడ్లు భవనాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లాలో పర్యటన సందర్భంగా ట్రిబుల్ ఆర్ భూ బాధితుల రైతుల పక్షాన పోరాడుతున్న తెలంగాణ సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ని యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ భూమి కోలిపోతున్న రైతులకు ప్రభుత్వం ఎకరానికి బహిరంగంగా మార్కెట్ల రేటు కంటే రెండింతలు ఎక్కువ ఇవ్వాలి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, భూమికి బదులు ఒక ఎకరానికి రెండు ఎకరాలు కొనుగోలు చేసిన ఇవ్వాలి. రైతుని సంతృప్తి పరిచి భూమి తీసుకోవాలి కానీ రైతును ఏడిపించి భూములు గుంజుకోవడం సరైనది కాదు రైతేసిన రాష్ట్రం ఏది కూడా బాగుపడలేదు కాబట్టి ట్రిబుల్ ఆర్ భూబాధితులకు ప్రభుత్వం న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు యాదయ్య గౌడ్, బిఆర్ఎస్ మండల కన్వీనర్ నర్రి నరసింహ,గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం, మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్వి అధ్యక్షులు నలపరాజ్ రమేష్, ప్రధాన కార్యదర్శి ఆడెపు సురేష్, యువజన సంఘం జిల్లా నాయకులు రాచకొండ గిరి, వర్ధన్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను కు ఘన స్వాగతం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయభాను శనివారం హైదరాబాద్ కు వచ్చారు. ఈ సందర్భంగా శంషాబాద్ విమానాశ్రయంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కాటిక నరేష్ ముదిరాజ్, తలకొండపల్లి మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు జూలపల్లి శ్రీను, విజయ్ తదితరులు ఘన స్వాగతం పలికారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు
- చల్లమల్ల కృష్ణారెడ్డి

**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మొగుదాల యాదయ్య గౌడ్, కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఉప్పరగొని అంజయ్య తల్లి ఉప్పారగొని నర్సమ్మ అనారోగ్యంతో మరణించడంతో వారి ఇరు కుటుంబాలను పరామర్శించి మొగుదాల యాదయ్య కుటుంబానికి 25,000 రూపాయలు, ఉప్పరగొని నర్సమ్మ కుటుంబానికి 20,000 రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నీరుపేద కుటుంబాలకు అండగా ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాస మల్ల యాదయ్య,చిలువేరు నరసింహ, బైకని నరేందర్ యాదవ్, మాజీ ఉపసర్పంచ్ మైలారం రాములు,మినుగు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# విష్ణు ఉన్నత పాఠశాలలో ఘనంగా "హిందీ భాషా" దినోత్సవం




**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 13:** విష్ణు ఉన్నత పాఠశాల నర్సాపూర్ శనివారం జాతీయ భాష హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రముఖ హిందీ కవి తులసీదాస్ చిత్రపటానికి పూల మాలను సమర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తరువాత హిందీ భాష ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు హిందీ ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించడం జరిగింది. 3,4,5 తరగతుల విద్యార్థులకు లేఖనా పోటీలను, 6 నుండి 10వ తరగతుల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. పోటీలలో ప్రతిభను కనపర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. నాగజ్యోతి, ఉప ప్రధానిపాధ్యాయులు విశ్వనాథ్ లు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమాన్ని హిందీ భాష ఉపాధ్యాయులు రాందాస్, శేఖర్, నందగోపాల్, భవాని ల ఆధ్వర్యంలో నిర్వహించగా ఇతర ఉపాధ్యాయ బృందం సహకారంతో విజయ వంతం చేయడం జరిగింది. విద్యార్థులందరు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు.

# హిందీ బాష దేశ సాంస్కృతిక ఐక్యతను ప్రతిబింబిస్తుంది

- పాఠశాల చైర్మన్ బండి వీణ-అనిల్ కుమార్ రెడ్డి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 13(క్రైమ్ మిర్రర్):** హిందీ బాష దేశ సాంస్కృతిక ఐక్యతను ప్రతిబింబిస్తుందని పాఠశాల చైర్మన్ బండి వీణ-అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.పట్టణ పరిధి విద్యానగర్ గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ముందస్తు హిందూ బాష దినోత్సవ వేడుకలను పాఠశాల ఆవరణంలో విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా హిందూ బాష ఔన్నత్యాన్ని తెలుపుతూ విద్యార్థులు ఉపన్యాసించారు.వేడుకలలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి మాట్లాడుతూ..హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తించిన రోజు అందుచేత హిందీ బాష దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన సంస్కృతిక వారసత్వాన్ని గుర్తుచేస్తుందని అన్నారు. రాష్ట్రీయ భాషా ప్రచార సమితి సూచన మేరకు 1953లో తొలిసారిగా హిందూ దినోత్సవం జరుపుకోవడం ప్రారంభమైందని అన్నారు. ప్రముఖ హిందీ కవి బెయోహార్ రాజేంద్రసింహ జయంతి సందర్భంగా హిందీ దివస్ జరుపుకుంటారని అన్నారు. ప్రాచీన కాలం నుంచి ఆధునిక కాలం వరకు హిందీ సాహిత్యం సమాజానికి దిశా నిర్దేశం చేసిందని అన్నారు. హిందీ బాష ఉపాధ్యాయులు ఆరిఫ్,జ్యోతి లకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాలాజీ సింగ్ ను పరామర్శించిన ఎల్ ఎన్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు బాలాజీ సింగ్ తండ్రి రతన్ సింగ్ ఠాకూర్(83) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. కల్వకుర్తి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి బాలాజీ సింగ్ ను కల్వకుర్తిలో ఆయన నివాసంలో రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి పరామర్శించారు. రతన్ సింగ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలతో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ బీసీ సంఘం అధ్యక్షుడు పిప్పల్ల వెంకటేష్, పర్వత్ కుమార్ యాదవ్, మాధారం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేల్ గ్రామంలో కొన్ని చోట్ల చీకటి మయంగా మారడంతో చలించిన

### ప్రముఖ వ్యాపార వేత్త బిఆర్ఎస్ పార్టీ నాయకులు నలపరాజు స్వామి

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 13(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామాలు కుంటు పడుతున్నాయి అందులో భాగంగా సర్వేల్ గ్రామంలో వీధి దీపాలు లేక ..త్రాగడానికి, వాడుకోవడానికి నీరు లేక..తడి చెత్త, పొడి చెత్త తీసుకుపోవడానికి ట్రాక్టర్ లేక..అనేక సమస్యలతో సతమత మవుతున్న తరుణంలో.. నలపరాజు స్వామి తన వంతు కృషిగా అత్య అవసరం ఉన్న చోట వారి యొక్క స్వంత నిదులచే వీరమళ్ళ గోపాల్ ఇంటి దగ్గర ఇనుప స్తంభం వేయించి 36 వాట్స్ ఎల్ఈడి బల్బు గుండె శ్రీశైలం ఇంటి దగ్గర 36 వాట్స్ ఎల్ఈడి బల్బు ఈసం యాదయ్య మాజీ ఎంపీటీసీ ఇంటి దగ్గర 36 వాట్స్ ఎల్ఈడి బల్బు వెలిగించి వారి యొక్క అవసరాలను తీర్చడం జరిగింది. నలపరాజు స్వామి మాట్లాడుతూ రానున్న రోజుల్లో సర్వేల్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో మరెంతో అభివృద్ధికి కృషి చేస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఈసం యాదయ్య, తంగలపల్లి అనంతం చారి, శేఖర్,సత్యనారాయణ,వీరమళ్ల గోపాల్, జంగయ్య , చిలకరాజు మల్లేష్ , శ్రీశైలం , తదితరలున్నారు.



# జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు సుంకిరెడ్డి-ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్

### ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు%డ

### TASK-C.O.O సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అమనగల్లు క్రైమ్ మిర్రర్:** నియోజకవర్గంలోని జర్నలిస్టులు మరియు వారి కుటుంబసభ్యుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆమనగల్, తలకొండపల్లి, మాడుగుల, కడ్తల్ మండలాల రిపోర్టర్స్ మిత్రుల కోసం ఆమనగల్ ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఉచిత మొబైల్ హెల్త్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది నాలుగు మండలాలకి చెందిన దాదాపు110 మంది మీడియా మిత్రులకు విజయవంతంగా ఆరోగ్య పరీక్షలు పూర్తి జర్నలిస్టు మిత్రులు రోజువారీ నిర్విరామ విధుల్లో నిమగ్నమై ఉండటంతో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేసే పరిస్థితులు ఎదురవుతున్నాయి,ఈ నేపథ్యంలో వారికి,వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ మొబైల్ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలతో డయాగ్నొస్టిక్ టెస్టులు CBP (Complete Blood Picture), Creatinine,T Bilirubin, B Bilirubin, Indirect, Cholesterol, Calcium, HbA1c మొదలగు టెస్టులు ఉచితంగా నిర్వహించడం జరిగింది,తదుపరి వారి ఆరోగ్య సమస్యలపై వారి రిపోర్ట్ ప్రకారం ప్రత్యేక నిపుణులైన డా.బృందంచే వారికి తగిన సలహాలు,సూచనలతో పాటు వారికి ఆర్గానిక్ హెల్త్ కిట్స్ కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా.సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ఎల్లప్పుడూ సమాజానికి మేల్కొలిపే దిశలో ముందువరుసలో నిలుస్తారని, ప్రజలకు సమాచారం అందించడంలో వారు ఎదుర్కొనే కష్టాలు,వారి కృషి వలన చాలాసార్లు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం దొరకదు, మన జర్నలిస్టులు మిత్రులు ఆరోగ్యవంతంగా ఉండటం సమాజానికి ఎంతో అవసరం, వారి కోసం వారి కుటుంబ సభ్యులకోసం వారి



ఆరోగ్యం,సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ హెల్త్ క్యాంప్ను ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా కొనసాగిస్తామని, రేపు అనగా 14 తారీఖు ఆదివారం నాడు కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో కల్వకుర్తి,వెల్దండ,చారకొండ మండలాల మీడియా మిత్రుల కోసం కూడా ఈ క్యాంప్ నిర్వహిస్తున్నామని అందరూ కూడా ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. రిపోర్టర్స్ మాట్లాడుతూ.. మా వృత్తి కారణంగా మేము తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోలేమని,మాకు మా కుటుంబ సభ్యులకు కూడా ఈ అవకాశాన్ని కల్పించడం చాలా సంతోషకరంగా ఉందనీ,ఇలాంటి ఉచిత ఆరోగ్య శిబిరం మా జర్నలిస్ట్ సోదరులకు చాలా ఎంతో సహకరంగా ఉందని,మాకు ఇది చాలా ఉపయోగకరమైన క్యాంప్ అని,మా కోసం ఇంత గొప్ప కార్యక్రమంతో ముందుకు వచ్చి నిర్వహించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి మనస్ఫూర్తిగాధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల రిపోర్టర్స్ తో పాటు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, రచ్చ శ్రీరాములు, నరేందర్ మల్లేష్ , గణేష్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, యాదయ్య, శ్రీపతి, శేఖర్, శ్రీను, మహేష్, కళ్యాణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని ఇంకుడు గుంతలు

### నెల రోజుల లోనే శిథిలావస్థ

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా, అధికారుల నిర్లక్ష్యమా?

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధి లోని లింగవారిగూడెం గ్రామంలో ఉపాధి హామీ నిధుల ద్వారా వర్షపు నీటిని నిలువ ఉంచుకోవడానికి ఒక మంచి ఉద్దేశంతో ఇంకుడు గుంతల కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగింది. కానీ మన కాంట్రాక్టర్లు, అధికారులు వాళ్ల స్వార్థాల కోసం వాళ్ళ కమిషన్ల కోసం నాణ్యతలేని కట్టడాలు కట్టి నిండా నెల రోజులు కాకముందుకే ఇంకుడు గుంత కోసం కట్టుకున్న గోడలు నెర్రెలు పారి కూలిపోవడం జరిగింది. ఇది కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా, అధికారుల నిర్లక్ష్యమా, దీనికి బాధ్యులు ఎవరు? దీనిని వెంటనే అధికారులు పట్టించుకోని చర్యలు తీసుకోవాల్సిందిగా మా యొక్క విన్నపం.





# సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు లోపిస్తే సహించేది లేదు

### అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పంచమి కాలనీలో సుమారు రూ. 40 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును పూర్తిస్థాయిలో లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గణేషన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ కృష్ణయ్య కు జన్మదిన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జీ బ్రహ్మేంద్ర, తెల్ల హరికృష్ణ

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదిన సందర్భంగా విద్యానగర్ బీసీ భవన్ లోని వారి కార్యాలయంలో తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగాల సంస్థ కార్యనిర్వక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్ర రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా బీసీల కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ, విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లు, విద్యార్థులకు హాస్టల్లో సీట్లు, గురుకుల పాఠశాలలు ఏర్పాటుకు కృషి చేస్తూ, బిసి సంక్షేమం కోసం ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేస్తూ ప్రజలకు చేరువై నిస్వార్థంతో బీసీలకు ఆత్మగౌరవం కల్పించిన నాయకుడని అన్నారు. ఉద్యమ నేత అలుపెరగని పోరాటం చేస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు.

## ఆర్ కృష్ణయ్య కు జన్మదిన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జీ బ్రహ్మేంద్ర, తెల్ల హరికృష్ణ

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదిన సందర్భంగా విద్యానగర్ బీసీ భవన్ లోని వారి కార్యాలయంలో తెలంగాణ బీసీ విద్యుత్ ఉద్యోగాల సంస్థ కార్యనిర్వక అధ్యక్షులు జీ బ్రహ్మేంద్ర రావు, తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా బీసీల కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ, విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లు, విద్యార్థులకు హాస్టల్లో సీట్లు, గురుకుల పాఠశాలలు ఏర్పాటుకు కృషి చేస్తూ, బిసి సంక్షేమం కోసం ఎన్నో విధాలుగా ఉద్యమాలు చేస్తూ ప్రజలకు చేరువై నిస్వార్థంతో బీసీలకు ఆత్మగౌరవం కల్పించిన నాయకుడని అన్నారు. ఉద్యమ నేత అలుపెరగని పోరాటం చేస్తూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నటువంటి గొప్ప వ్యక్తి అని కొనియాడారు.



# ఫతేనగర్ డివిజన్ లో స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్ పర్యటనలో భాగంగా దీన్ దయాల్ నగర్ కాలనీలో టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ దీన్ దయాల్ నగర్ లో గత కొన్ని నెలలుగా రోడ్డు, డ్రైనేజ్ పైపులు వేయలేదని వాటి వల్ల బస్తీ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని బండి రమేష్ దృష్టికి తీసుకురాగా వెంటనే సిబ్బంది, జిహెచ్ఎంసి ఈ ఈ ఫోన్ చేసి మాట్లాడారు. రెండు మూడు రోజుల్లో రోడ్డు వేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. అందులో భాగంగా గతంలో దీన్ దయాల్ నగర్ కాలనీ లో దుర్గామాత అమ్మవారి గుడి ప్రతిష్టకు బండి రమేష్ సందర్శించి 50 వేల రూపాయలు అమ్మవారి గుడికి ఇస్తానని మాట ఇచ్చారు. బస్తీకి వచ్చిన సందర్భంగా బస్తి ఆలయ కమిటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి కి రూ. 50,000/- చెక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, సాయిల్ యాదవ్, కార్యదర్శి హరి ప్రసాద్ నాయుడు, కమిటీ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, దుర్గయ్య, అశోక్ కుమార్, నాగరాజ్, నరసింహ యాదవ్, మానయ్య, రాములు, మీనా, కుర్మయ్య, జగదీష్, ఆయాజ్, హమీద్, వరహాల స్వామి తదితరులు పాల్గొన్నారు.





# నిరుపేదలు నివసించే చోట ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ చిత్తారమ్మ టెంపుల్ వద్ద సికింద్రాబాద్ లైన్స్ క్లబ్ శనివారం ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపుకు కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అన్ని రకాల వైద్య సమస్యలకు పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఎంతో మంది నిరుపేదలు క్యాన్సర్, గుండె, రక్త పరీక్షలు మొదలగు వంటి వైద్య పరీక్షల నిమిత్తం ఈ శిబిరాన్ని వినియోగించుకోవడం ఇంత పెద్ద స్థాయిలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం పై లైన్స్ క్లబ్ సభ్యులను మాధవరం కృష్ణారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, లైన్స్ క్లబ్ మెంబర్లు గంప నాగేశ్వరరావు, చంద్రశేఖర్, చంద్రమోహన్, రమేష్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, మూసపేట్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నాయకులు జిల్లా గోపాల్, పంచశీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# స్వచ్ వాయు దివాస్ వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో స్వచ్ వాయు దివాస్, వన మహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా దేవాలయంలో సుదర్శన హోమం లో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో స్వచ్ వాయు దివాస్, వన మహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా సెవెన్ హిల్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో వచ్చిన భక్తులకు తులసి, మారేడు, మునగ, మెహందీ, రాణపాల, బంతి, మందారం తదితర మొక్కలను పంపిణీ చేశామని తెలిపారు. ఈ




కార్యక్రమంలో జిహెచ్ఎంసి హార్టికల్చర్ విభాగం దాసు, వారి సిబ్బంది, నాయకులు, భక్తులు, డివిజన్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దిల్కుష్ నగర్ లో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పాదయాత్ర...యుగంధర్ రెడ్డి



**బాలానగర్, సెప్టెంబర్ 13 (క్రైమ్ మిర్రర్) :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజా పాలనలో ప్రజలను భాగస్వాములను చేస్తూ సంక్షేమ పథకాలు చేరవేస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పాలనను మరింత పటిష్టం చేసేందుకు నేడు ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు బాలానగర్ డివిజన్ లోని దిల్కుష్ నగర్ లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాదయాత్ర నిర్వహించినట్లు ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఓ ప్రకటనలు తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ పాల్గొంటారు. కావున ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజన విభాగం, మహిళా విభాగం, కార్మిక విభాగం, విద్యార్థి విభాగం తదితర విభాగాల నుండి కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు హాజరు కావలని ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి కోరారు.

# బిట్టు అండాలు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి**

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 13(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం వాయిల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిట్టు సత్యనారాయణ మాతృమూర్తి బిట్టు అండాలు పరమపదించిన విషయం తెలుసుకొని వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి... ఆమె అకాల మరణం పట్ల చింతిస్తూ.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులను పరామర్శించిన. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాసమల్ల యాదయ్య, మైలారం రాములు, చెక్క నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# షాపర్స్ స్టాప్ ఇనార్బిట్ మాల్, హైదరాబాద్ వద్ద ఇబ్రహీం ఆలీ ఖాన్ రోన్ కొత్త సేకరణ ప్రారంభం..

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** భారతదేశపు ప్రముఖ ఫ్యాషన్, అందము గిఫ్టింగ్ గమ్యస్థానము, షాపర్స్ స్టాప్ హైదరాబాదులోని తన ఇనార్బిట్ మాల్ లో నటుడు , యూత్ ఐకాన్ ఇబ్రహీం ఆలీ ఖాన్ తో తారలతో కూడిన ప్రత్యేక కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా , క్రికెట్ ఐకాన్ విరాట్ కోహ్లీతో కలిసి బ్రాండ్ యొక్క కొత్త అంబాసిడర్ గా నటుడిని ప్రకటిస్తూ ప్రముఖ పురుషుల దుస్తుల బ్రాండ్ రోన్ నుండి తాజా కలెక్షన్ ప్రారంభం జరిగింది. ఇబ్రహీం, కొత్త ఫ్యాషన్ కలెక్షన్ ను చూడటానికి వచ్చిన ఫ్యాన్స్, షాపర్స్ ను ఆకట్టుకుని ఈ వేడుక విజయవంతంగా జరిగింది. తల నుండి కాళ్ళ వరకు రోన్ దుస్తులు ధరించిన ఇబ్రహీం బ్రాండ్ యొక్క ఆధునికత,యవ్వన స్ఫూర్తిని ప్రదర్శిస్తూ ఫ్యాషన్, సంగీతము మరియు సెలెబ్రిటి గ్లామర్ ల మరపురాని మధ్యాహ్నాన్ని సృష్టించారు. ఈ వేడుక గురించి వ్యాఖ్యానిస్తూ.. కవీంద్ర మిశ్రా కస్టమర్ కేర్ అసోసియేట్, మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ, షాపర్స్ స్టాప్ లిమిటెడ్, ఇలా అన్నారు, షాపర్స్ స్టాప్ వద్ద మేము మా వినియోగదారులకు ఉత్తమమైన, ప్రీమియం ఫ్యాషన్ అనుభవాలు అందించుటకు నిరంతరం ఆవిష్కరణలు చేస్తూనే ఉంటాము. ఇబ్రహీం ఆలీ ఖాన్ తో హైదరాబాదులో జరిగిన రోన్ యొక్క తాజా కలెక్షన్ ప్రారంభము, యవ్వనము, స్టైల్ మరియు వ్యక్తిత్వముల సంబరము. తమ ప్రత్యేక స్టైల్ ను వ్యక్తపరచే నమ్మకాన్ని అందించే సాహసోపేతమైన, ట్రెండ్ సెట్ చేసే డిజైన్లను కలుపుతూ రోన్ మా పోర్ట్?ఫోలియోకు ఒక విభిన్నమైన స్థానాన్ని తెస్తుంది.ఈ వేడుక తన వినియోగదారులకు తాజా మరియు క్యూరేట్ చేయబడిన ఫ్యాషన్ ఎంపికలను అందించాలనేషాపర్స్ స్టాప్ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.దఅంజనా రెడ్డి, రోన్ సహ-వ్యవస్థాపకురాలు ఇలా అన్నారు రోన్ ప్రయాణము ప్రారంభం అయినప్పుడు షాపర్స్ స్టాప్ సహకారము ఎప్పుడు నాకు ఉంది. ఈ మార్గములో మేము అప్పటి నుండి కలిసి ప్రయాణించాము. మా కథలో పెద్ద భాగము అయిన ఈ ప్రదేశములో మా కొత్త కలెక్షన్ ను ఇబ్రహీం తో ప్రారంభించడం మాకెంతో ప్రత్యేకంగా అనిపిస్తోంది. రోన్ బ్రాండ్ అనుభవము మరియు ఉత్పత్తులు ఉత్తమ విధానములో తీసుకొనిరాబడ్డాయని నిర్ధారిస్తూ.. కవీంద్ర మిశ్రా కూడా మాకు




మార్గదర్శనం చేశారు.ఈ వేడుక గురించ్ వ్యాఖ్యానిస్తూ ఇబ్రహీం అలీ ఖాన్ ఇలా అన్నారు, "సహజంగా,ఆత్మవిశ్వాసంతో ఉండే విధంగా ఉంటాయి కాబట్టి రోన్ తో కలవడం చాలా సహజంగా ఉంది. నేను ఇటువంటి భావనతోనే స్టైల్ ను చూస్తాను, నేను అలాగే జీవిస్తాను. కొంతకాలం నుండి నేను రోన్ దుస్తులు ధరిస్తున్నాను మరియు ఇప్పుడు నాకు నేనే అనిపించాను. మరొకవైపు, షాపర్స్ స్టాప్ చిన్నప్పటి నుండి నా జీవితములో ఒక భాగము అయింది. నేను ఇక్కడ షాపింగ్ చేస్తూనే పెరిగాను. అందుకే ఈ ప్రయాణము, భాగస్వామ్యము నాకు చాలా ఆనందంగా మరియు వ్యక్తిగతంగా అనిపిస్తోంది. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు, రోన్ ఏడబ్ల్యూ'25 కలెక్షన్ మీ స్టైల్ ను ధృఢంగా ఉంచుతుంది. శుక్రవారం క్లబ్ వైబ్స్ కోసం, ప్రీమియం షర్ట్స్, ఫ్లాట్-నిట్ పోలోస్, డెనిమ్ వాషెస్ ట్రౌజర్స్ గురించి ఆలోచించండి, ఇవి పగటిపూట వ్యాపార కార్యకలాపాలకు రాత్రి పూట సంబరాలకు పనికి వస్తాయి. సూర్యుడి అస్తమించినప్పుడు, విలాసవంతమైన, బంగారు-కాంతులీనే బట్టలు సాహసోపేతమైన ఆకృతులతో రోన్ ముందుకు వస్తుంది, ఎందుకంటే స్పాట్?లైట్ మిమ్మల్ని కనుగొనడమే కాదు, మీరు దానిని సొంతం చేసుకుంటారు. ఈ సందర్భము, సంగీతము, ఫోటో ఓపీలు , స్టైల్ తో షాపర్స్ కు ప్రేరణ కలిగిస్తూ ఫ్యాషన్ కు జరిగిన ఒక నిజమైన వేడుక. కొత్త రోన్ కలెక్షన్ షాపర్స్ స్టాప్ దుకాణాలలో ఆన్లైన్ లో ఇప్పుడు అందుబాటులో ఉంది అని తెలిపారు.

# ఎమ్మార్పీ ధరకే యూరియాను విక్రయించాలి

**యూరియాను అక్రమంగా నిల్వ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు**

**చండూరు సిఐ ఆదిరెడ్డి**

**చండూరు, క్రైమ్ మిర్రర్:** ఫర్టిలైజర్ డీలర్లు రైతులకు ఎంఆర్పి ధరకే యూరియాను విక్రయించాలని చండూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆదిరెడ్డి అన్నారు. శనివారం చండూరు పోలీస్ స్టేషన్లో ఫర్టిలైజర్ డీలర్ల కు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియాను ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని, అక్రమంగా యూరియాను నిల్వ చేసి కొరత సృష్టించిన అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా ఏ డి ఏ వేణుగోపాల్ మాట్లాడుతూ ఫర్టిలైజర్ డీలర్లు ఎవరైనా యూరియాను రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని అదేవిధంగా అటువంటి షాపు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని సూచించారు. దుకాణదారులు ప్రతినిత్యం స్టాక్ బోర్డ్, రిజిస్టర్, ఈపాస్ యంత్రాలను అప్డేట్ చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో చండూరు ఎస్సై వెంకన్న, మండలం ఫర్టిలైజర్ డీలర్లు పాల్గొన్నారు.




# ఆదర్శ కాలనీ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్న బి ఆర్ ఎస్ యువజన అధ్యక్షుడు అక్కెం రాఘు యాదవ్



**గండిపేట్ : క్రైమ్ మిర్రర్:** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను స్వయంగా పరిశీలించిన బి ఆర్ ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు అక్కెం రాఘు యాదవ్ శనివారం పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. రోడ్డుపై మురుగు నీరు నిలిచిపోవడం, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు అక్కెం రాఘు యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీ పిల్లలు, వృద్ధులు, మహిళలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని వారు వివరించారు. ఈ సందర్భంగా అక్కెం రాఘు యాదవ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలే మా సమస్యలు. ఆదర్శ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తాను. శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తీసుకునే వరకు నేను స్వయంగా పర్యవేక్షిస్తాను. మైలార్ దేవ్ పల్లి డివిజన్ ప్రజలకు ఎప్పుడైనా అవసరం అయితే నేను అందుబాటులో ఉంటాను అని భరోసా ఇచ్చారు. స్థానిక ప్రజలు ఆయన పర్యటనకు హర్షం వ్యక్తం చేస్తూ తమ సమస్య పరిష్కారంపై నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భువమ్మా, , నరేష్ యాదవ్, శ్రీకాంత్, శంకర్ యాదవ్, కుల్దీప్, హసీనా, రాణి, జ్యోతి, సుగుణ, వెంకటేష్, శ్రీహరి పద్మశాలి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 13:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల లో భాగంగా శనివారం రోజున తుర్కయంజాల్‌లోని అరుణ కన్వెన్షన్ హాల్లో "తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం %-% వాస్తవాలు, వక్రీకరణలు" అనే అంశంపై టీ ఎస్ యుటీఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆవాజ్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు అబ్బాస్ హాజరై, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విశిష్టతను,ఆనాడు కమ్యూనిస్టులు చేసిన త్యాగాలను,భూస్వాముల అణచివేతల నుండి ప్రజలను రక్షించడానికి,నిజాం ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలను సవివరంగా ప్రస్తావించారు. ముఖ్యంగా 1946 సెప్టెంబర్ 11న ప్రారంభమైన సాయుధ పోరాట పిలుపు చారిత్రక మలుపుగా నిలిచిందని ఆయన గుర్తు చేశారు. అబ్బాస్ ప్రస్తుత సమాజంలో కొన్ని మతోన్మాద శక్తులు చేస్తున్న దుష్ప్రచారాలను ఎత్తి చూపుతూ,అసలైన విముక్తి అంటే ఏమిటి? విలీనం అంటే ఏమిటి? విమోచనమంటే ఏమిటి? అనే ప్రశ్నలపై 1946%-%1951 మధ్య జరిగిన సంఘటనలను వివరిస్తూ, నిజాం ప్రభుత్వం రజాకారుల దురాగతాలను కూలంకషంగా వివరించారు. మేధావులు మౌనంగా ఉంటే చరిత్రను




వక్రీకరించే అవకాశం ఉంటుందని, ప్రజలకు అవగాహన కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగయ్య, సిఐటియు రంగారెడ్డి జిల్లా నాయకులు పగడాల యాదయ్య,యుటీఎఫ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, ఉపాధ్యక్షులు బింగి రాములయ్య, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సుగంధ,సిఐటియు నాయకులు కిషన్,మహేశ్వరం మండలాధికారి కసనా నాయక్,స్లడీ సర్కిల్ కన్వీనర్ బొడ్డుపల్లి రాములయ్య, జిహెచ్ఎం శ్రీనివాసులు, నాయకులు,కార్యకర్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న దాన్యం లారీ పట్టివేత..

**వనపర్తి క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** వనపర్తి జిల్లా రైస్ మిల్లులకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల వద్ద నుంచి దాన్యం కొనుగోలు చేసి వారికి మిల్లింగ్ చేయడానికి అప్పగిస్తే కొంతమంది రైస్ మిల్ యజమానులు దాన్యమును పక్కదారి పట్టించి కోట్లు గడిస్తున్నారు. ఈ విషయంలో సంబంధిత పౌర సరఫరాల శాఖ అధికారుల పనితీరుపై గ్రామస్తులు మండిపడ్డారు. ధాన్యాన్ని అక్రమంగా తరలిస్తే వారిపై కఠినంగా శిక్షించాలని, అంతేకాకుండా ఆ రైస్ మిల్లు బ్లాక్ లిస్టులో పెట్టి కేసులు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, పౌర సరఫరాల శాఖలో పనిచేస్తున్న కొంతమంది అధికారులు, రైస్ మిల్లుల యజమానులతో కుమ్మక్కై వనపర్తి జిల్లా వ్యాప్తంగా కోట్ల రూపాయల ధాన్యం బయట మార్కెట్ కు వెళ్ళిపోయింది. ఈ ధాన్యం స్థానంలో పిడిఎఫ్ బియ్యం కొనుగోలు చేసి దానిని రీసైక్లింగ్ చేసి ప్రభుత్వానికి అప్పగిస్తున్నారు. ధాన్యాన్ని బయట మార్కెట్లో 3500 రూపాయలకు అమ్మకాలు జరిపి, 2 వేల 800 కు పిడిఎఫ్ బియ్యం కొనుగోలు చేసి ప్రభుత్వానికి అప్పగిస్తున్నారు. గత గులాబీ ప్రభుత్వం నుంచి, కాంగ్రెస్ ప్రభుత్వం వరకు పెద్ద ఎత్తున రైస్ మిల్లులకు కేటాయించిన దాన్యం పక్కదారి పడుతుంది. శుక్రవారం అర్ధరాత్రి వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం వైశాఖ పురం గ్రామం నుంచి విమల ఇండస్ట్రీస్ యజమాని అక్రమంగా ధాన్యం కర్ణాటక




రాష్ట్రం రాయచూరు కు తరలిస్తుండగా గ్రామస్తులు ధాన్యం ఉన్న లారీని పట్టుకొని పోలీసులు సమాచారం తెలియజేశారు. ఈ ధాన్యమునకు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు,వే బిల్లులు లేకపోవడంతో డ్రైవర్, క్లీనర్లు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ లారీల్లో 384 ధాన్యం బస్తాలు 288 క్వింటాల వరకు ధాన్యం బస్తాలు ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా పౌరసరఫరాల శాఖ అధికారులు అవినీతికి చోటు కల్పించకుండా, అక్రమంగా ధాన్యమును తరలిస్తున్న రైస్ మిల్ యజమానిపై కేసు నమోదు చేసి, పలువురు డిమాండ్ చేస్తున్నారు.. ఈ విషయంపై స్థానిక ఎస్సై యుగంధర్ రెడ్డిని వివరణ కోరగా, శుక్రవారం రాత్రిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న దాన్యం లారిని స్థానికులు సమాచారం తెలిపితే పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించామని వెల్లడించారు, ఈ విషయంపై పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని, వారి ఆధ్వర్యంలో పంచనామా చేయడం జరుగుతుందని వాళ్లు ఫిర్యాదు చేస్తే తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# బీజేపీ కార్యక్రమాలను నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలి

**మైలార్‌దేవ్‌పల్లి-2 డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్‌రెడి**

**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి-2 డివిజన్ అధ్యక్షులు సురెడ్డి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం కాటేదాన్‌లో ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు, విశ్వకర్మ జయంతి, తెలంగాణ విమోచన దినోత్సవం సంబంధించి ఏర్పాట్లు సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17వ తేదీన రక్తదాన శిభిరం, జాతీయ జెండా ఆవిష్కరణ, ప్రథమ ఇంజనీర్ విశ్వకర్మని స్మరించుకోవడం, సెప్టెంబర్ 18న స్వచ్ఛ భారత్ కార్యక్రమం, సెప్టెంబర్ 23న బస్తీ పర్యటన(ప్రజలతో కలిసి సమస్యల పరిష్కారం కోసం సమావేశాలు), సెప్టెంబర్ 25న ప్రతి బూత్‌లో ఒక చెట్టు నాటే కార్యక్రమం, అక్టోబర్ 2వ తేదీన మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రీని స్మరించుకోడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో అన్ని బీజేపీనాయకులు, కార్యకర్లతో కలిసి ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు అడికే రాజు, అడికే మహేందర్, ఓబీసీ మోర్చా నాయకులు బొమ్మ రాజు, నర్సింహ్మ, వెంకట్‌రమణగుప్తా, వై.ప్రభాకర్, బల్ల శ్రీనివాస్‌యాదవ్, గూడూరి అంజి, కొండల్‌రెడ్డి, సకెట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి తరలిస్తున్న వ్యక్తులు అరెస్ట్



**క్రైమ్ మిర్రర్,మంగపేట:** గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఏటూరు నాగారం సిఐ శ్రీనివాస్,మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి తెలిపారు. శనివారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నిందితులను హాజరుపర్చి వివరాలు వెల్లడించారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణపల్లి చెక్ పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆటోలో సతీష్, సాగర్, ఖలీమ్, దుర్గా ప్రసాద్, శ్రీనాథ్ అనే వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని పట్టుకోని విచారించి తనిఖీ చేయగా వారి వద్ద 1 కేజీ 820 గ్రాముల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి విలువ మార్కెట్లో రూ.90 వేలు ఉంటుందని సతీష్ ,సాగర్ ,ఖలీమ్, దుర్గాప్రసాద్ మరియు శ్రీనాథ్ ఒక టీం గా ఏర్పడి సీలేరు నుంచి గంజాయిని తీసుకొని వచ్చి చుట్టూ పక్క ప్రాంతాలలో అధిక ధరలకు అమ్ముతున్నారని రమణక్కపేటకు చెందిన శ్రీను అనే వ్యక్తి ఇవ్వడానికి వస్తూ పట్టుబడ్డారని తెలిపారు. ఎవరైనా గంజాయి సేవించిన అమ్మిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గంజాయి గురించి సమాచారం ఇస్తే తగిన పారితోషికం ఇస్తామని తెలిపారు. నిందితులని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై టీవీఆర్.సూరిని సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు. సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ కాంతారావు, చంద్రమోహన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా చెట్లను నరికివేస్తే కఠిన చర్యలు

**తుర్కయంజాల్, సెప్టెంబర్ 13:** అనుమతులు లేకుండా చెట్లను నరికివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ మన్నెగూడ పరిధిలోని ఎన్ఎస్ఆర్ నగర్ కాలనీ శ్మశాన వాటికలో అక్రమంగా చెట్లను నరికిన ఎస్. లక్ష్మయ్య,ఎస్.మల్లయ్య లకు మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ వనిత రూ.15000 ల రూపాయలు జరిమానా విధించారు. ఇలాంటి ఘటనలు ఎక్కడ జరిగిన తమ దృష్టికి తీసుకురావాలి ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజినీర్ సురేష్, జవాన్ మధు, శివ, తదితరులు పాల్గొన్నారు.





## మణికొండలో బీజేపీ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు సేవా పక్వాడ్ కార్యక్రమాలు

**గండిపేట్(క్రైం మిర్రర్):** భారతీయ జనతా పార్టీ కేంద్ర, రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బీజేపీ సేవాపక్ష ఉత్సవాలు(కార్యశాల) సెప్టెంబర్ 17న మన ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు సందర్భంగా ప్రారంభించడం జరుగుతుందని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ రెండు వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా కోరడం జరిగింది. మున్సిపాలిటీలో రక్తదాన శిబిరం, వివిధ సేవా కార్యక్రమాలు, 18వ తేదీన చిత్రలేఖన పోటీలు, 25వ తేదీన దిన్‌దయాల్ పుట్టిన రోజు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం 27వ తేఈదన దివ్యాంగులకు సన్మానం, 28వ తేదీన విశిష్ట సేవలు చేసిన వారికి సన్మానించడం, అక్టోబర్ 2న గాంధీ జయంతి లాల్‌బహదూర్ శాస్త్రీ జయంతి అలాగే ఖాది వస్త్రాలు కొనవలసిందిగా వివిధ కార్యక్రమాలు చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సి.బీరప్ప, కందుల శ్రీనివాస్‌రెడ్డి, కొప్పుల భాష, అంజన్‌కుమార్‌గౌడ్, మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ల నరేందర్‌రెడ్డి, మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు జె.సిద్ధప్ప, జె.లక్ష్మి, ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి జి.వినోద్, సి.బీరప్ప, సి.హెచ్.ఇందిరా, సంగీత, శ్రవంతి, సరస్వతి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గసభ్యులు బి.శివ, ఈ.నర్సింగ్‌రావు, బి.శివకుమార్, డి.రాజేష్, కె.శ్రీనివాసరెడ్డి, శంకర్‌సింగ్, ఆనంద్‌రావు, మధు, ఎం.గణేష్, కోశాధికారి యాలాల యాదయ్య, దిలీప్‌కక్కడ్ తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ జెడ్‌పిహెచ్‌ఎస్‌లో సీసీ కెమెరాల ప్రారంభం

**గండిపేట్(క్రైం మిర్రర్):** అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, సబ్ ఇన్‌స్పెక్టర్ పార్వతిల ఆధ్వర్యంలో పాఠశాల పూర్వ విద్యార్థి ఆవుల శ్రీకాంత్‌రెడ్డి ఆర్థిక సహాయంతో ఆరు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించిప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు. ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థులు స్పందించినపుడే పాఠశాలలో అభివృద్ధి చెందుతాయని కాబట్టి ప్రతి పూర్వ విద్యార్థి ఒక బాధ్యతగా మీరు చదువుకున్న పాఠశాలలను అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం ఆవురం శ్రీకాంత్‌రెడ్డిని శాలువాలతో సత్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలుగా పని చేసి రిటైర్డ్ అయిన రేణుక పాఠశాల గేటు శిథిలావస్థలో ఉన్న విషయం తెలుసుకోని దాని మరమ్మత్తుల కోసం ఎనిమిది వేల రూపాయల విరాళంగా ఇవ్వడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాససాగర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ అక్రమ డిప్యూటేషన్ లను రద్దు చేయాలి

- అక్రమ డిప్టేషన్ కు పాల్పడిన జిల్లా విద్యాధికారి పైన చర్యలు తీసుకోవాలి
- ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నల్లగొండ జిల్లాలో విద్యాశాఖ లో అక్రమ డిప్యుటేషన్ లకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ అన్నారు. నల్లగొండ జిల్లాలో దాదాపుగా 18 మంది ఉపాధ్యాయులను అక్రమంగా వర్క్ అడ్జస్మెంట్ జీ.వో నెంబర్ 25 కు భిన్నంగా జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి విద్యార్థుల భవిష్యత్తు కొరకు కాకుండా ఉపాధ్యాయుల స్వప్రయోజనాల కొరకు వారు పనిచేస్తున్నారు. అని వారు పని చేస్తున్న పాఠశాలలో అవసరం ఉన్నప్పటికీ వారిని అక్కడ పని చేనియకుండా పీ.ఏ.పల్లి, చందంపేట, నాంపల్లి, కొండమల్లేపల్లి, శాలిగౌరారం, అడవి దేవులపల్లి, చండూరు, నార్కట్ పల్లి, గుర్రంపూడు మొదలైన మండలాల నుండి నల్లగొండకు దగ్గరగా ఉన్న పాఠశాలలకు అవసరం లేకున్నప్పటికీ డిప్యూటేషన్ వేశారు. ఉదాహరణకు నాంపల్లి మండలంలోని నర్సింహుల గూడెంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండవలసింది ఉన్నది. వారిలో ఒకరిని డిప్టేషన్ వేశారు. అది కూడా ఒక ప్రధానోపాధ్యాయురాలను అనారోగ్యం పేరుతో ఈ విధంగా వేయటం ఏమిటని, మా ప్రధానోపాధ్యాయురాలు మాకే పంపించాలని సోమవారం రోజు గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ కి నర్సింహులగూడెం విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు వచ్చి విన్నవించుకున్నారు. వెంటనే స్పందించిన కలెక్టర్ డీ.ఈ.ఓ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఆ ఉపాధ్యాయురాలును నరసింహుల గూడానికి పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. అయితే డీ.ఈ.ఓ గారు ప్రోసిడింగ్ నెంబర్:3327/బి2-2025 పేరుతో తేది: 9/9/2025. రోజు ఆర్డర్ ఇచ్చి వెనక్కు పంపించారు. అదే రోజు అదే ఆర్డర్ను అబియన్స్ లో పెట్టి మరల కలెక్టర్ అప్రూవల్ తో వారు ఇంకొక ఆర్డర్ ఇచ్చి పులిపలుపులో పనిచేయాలని అనడం ఎంతవరకు సమంజసం అని ? ఒకే రోజు రెండు భిన్నమైన ఆర్డర్లు ఇవ్వడం! ఒకటేమో నర్సింల గూడెంకు వెళ్ళమని, రెండోది పులిపలుపుల లో ఆమె సేవలు అవసరం లేకున్నా అక్కడికి తిరిగి పంపడం వెనుక రాజకీయ పలుకుబడి ఉందని, ఇలాంటివి అధికారులు మానుకోవాలని పేద విద్యార్థుల కోసం పనిచేయాలని, విద్యార్థుల ఉపాధ్యాయుల నిష్పత్తి ప్రకారం ఎక్కడ విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండి ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నప్పుడే సర్దుబాటు చేయాలి గాని అవసరం లేకున్నా ఉపాధ్యాయుల స్వప్రయోజనాల కోసం వేస్తున్న డిప్టేషన్లు రద్దుచేసి పేద విద్యార్థులు న్యాయం చేయాలని వారు కోరారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్దుబాటు జీ.వో 25 ను పాటించాలని లేకుంటే విద్యాశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహులగూడెం విద్యార్థులు వారి తల్లిదండ్రులు విద్యార్థి సంఘాల వాళ్ళు, ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, మారుపాక కిరణ్, ధీరావత్ వీరన్న నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ ఫిరాయింపులపై మాట్లాడడం మానేసి ప్రజా అవసరాలపై ఆలోచించాలి

- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొప్పుల హరీష్‌గౌడ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** పార్టీ ఫిరాయింపుల గురించి మాట్లాడడం మానేసి ప్రజా అవసరాల గురించి ఆలోచించడం మొదలు పెట్టండి అని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లగొప్పుల హరీష్‌గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధితో పాటుగా జంట నగరాల తాగునీటి అవసరాలను తీర్చడానికి మంచినీటి కోసం దాదాపు 7360 కోట్లతో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాలను గోదావరి నీటితో నింపడం ద్వారా జంట నగరాల దాహార్తిని తీర్చేందుకు ఒక నూతన పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇదే శాసన సభ్యులకు ప్రజా అవసరాల పట్ల ఉన్న అవగాహన, చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఇది కేవలం గవర్నమెంట్ ద్వారానే సాధ్యం అనే ఉద్దేశంతో ప్రజా అవసరాల దృష్టిలో ఉంచుకోని శాసన సభ్యులు, ముఖ్యమంత్రికి సహకరించడం జరిగిందన్నారు. విద్యా రంగ అభివృద్ధి కోసం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంచిరేవులలో 20 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన పాఠశాల, రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం 438 కోట్లతో ఇటీవలే ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం, అనేక ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రంలోనే ఎక్కువ నిధులు మంజూరు చేసిన నియోజకవర్గంగా రాజేంద్రనగర్ నిలిచిందనడంలో సందేహం లేదన్నారు. నూతన హైకోర్టు భవనాన్ని కూడా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని నెలకొల్పాలనుకోవడం వెనుక ఎమ్మెల్యే పాత్ర ఎంతో ఉందన్నారు. ఇన్ఫ్రాస్ట్రక్చర్ విషయంలో ఇప్పటికే వేల కోట్ల నూతన పనులు నియోజకవర్గంలో అంతట జరుగుతూ ఉన్నాయన్నారు. ఇటువంటి మహత్తర పనులు చేస్తున్న కారణం చేతనే వరుసగా నాలుగుసార్లు ప్రకాష్‌గౌడ్‌ను రాజేంద్రనగర్ నియోజకవర్గం తరపున గెలవడం జరిగిందన్నారు. అది దృష్టిలో ఉంచుకోని నాయకులు వివర్శలు మానేసి ప్రజల మధ్య తిరిగితే ఎంతో కొంత లాభం చేకూరుతుందన్నారు. ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకోని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్యేలను పార్టీ ఫిరాయింపుల పేరుతో నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. ఇదంతా ప్రజాప్రయోజనార్థం తప్ప ఎటువంటి స్వార్థం లేదని ప్రజలందరికీ అర్థమవుతున్న కొంతమంది నాయకులకు చెవికి ఎక్కడం లేదన్నారు.

